Nava Telangana

01- 18/02/17.

# లక్ష్యసాధన ఉంటే అసాధ్యమైనా సుసాధ్యమే

## మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్వీఎస్‌రెడ్డి

నవతెలంగాణ - సిటీబ్యూరో

లక్ష్య సాధన ఉంటే అసాధ్యమైనా సుసాధ్యం చేయొచ్చని, లక్ష్యం చేరేందుకు అనునిత్యం ప్రయత్నించాలని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఓటమితో ఎన్నడూ కుంగిపోవద్దని, ఓటమి గెలుపునకు తొలి మెట్టని అన్నారు. శుక్రవారం ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ టెక్నాలజీ హైదరాబాద్ క్యాంపస్‌లో లీడర్‌షిప్ సిరీస్-2017లో భాగంగా 'అవకాశాలు - సవాళ్లు' అనే అంశంపై మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రసంగించారు. సంక్షోభం సమయంలో నాయకుడు క్రియాశీలకంగా వ్యవ హరించాలని, ఎన్ని ఆటుపోటులు ఎదురైనా మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మెట్రో ప్రాజెక్టు హైదరాబాద్ నగరంలో ప్రారంభ దశలో ఎదురైన సవాళ్లను విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని దేశంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో సరికొత్త టెక్నాలజీతో ముందుకు వెళు తుందని తెలిపారు. ప్రపంచ స్థాయి సాంకేతికను ఉపయోగించి మెట్రో ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. ఈ సందర్భంగా మెట్రో ప్రారంభ దశలో ఎదురైన సవాళ్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ మెనేజ్‌మెంట్ చైర్‌పర్సన్ డాక్టర్ కె.శ్రీహర్షరెడ్డి, ఇంటర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ సౌరవ్ భట్టాచర్య కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.